# 15th round of Foreign Office Consultations between India and Singapore

August 11, 2021

# భారత్ మరియు సింగపూర్ మధ్య 15వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

ఆగస్ట్ 11, 2021

1. భారత్-సింగపూర్ మధ్య 15వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు 2021 ఆగస్ట్ 11న వర్చువల్‌గా జరిగాయి. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని కార్యదర్శి (తూర్పు) Ms. రివా గంగూలీ దాస్ నేతృత్వం వహించగా, సింగపూర్ ప్రతినిధి బృందానికి సింగపూర్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని శాశ్వత కార్యదర్శి శ్రీ చీ వీ కియాంగ్ సారథ్యం వహించారు.

2. మొత్తం ద్వైపాక్షిక సంబంధాలు అన్నింటినీ ఇరు పక్షాలు సమీక్షించాయి అలాగే మహమ్మారి పరిస్థితుల్లోనూ ద్వైపాక్షిక సంబంధాలను ముఖ్యంగా వాణిజ్యం మరియు రక్షణ సహకారాన్ని తగినంతగా పెంపొందించుకోవడడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశాయి. ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి గల మార్గాలపై ప్రతినిధి బృందాలు చర్చించాయి. ప్రయాణ నియంత్రణలను సడలించడం అలాగే ప్రజా సంబంధాలను పునరుద్ధరించడం గురించి కూడా చర్చించాయి. కోవిడ్ రెండో వేవ్ సమయంలో అందించిన మద్దతుకు గాను సింగపూర్‌కు కార్యదర్శి (తూర్పు) ధన్యవాదాలు తెలియజేశారు.

3. ఆసియాన్-భారత్ సంబంధాలు అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ సింగపూర్ సహకారానికి సంబంధించిన అంశాలను కూడా ఈ సందర్భంగా చర్చించారు. ఆసియాన్‌లో భారత్‌కు సంబంధించి దేశ సమన్వయకర్తగా మూడేళ్ల కాల వ్యవధి (2021-2024)కి సింగపూర్ బాధ్యతలు చేపట్టింది. ఈ ప్రాంతానికి సంబంధించిన అంతర్జాతీయ మరియు వ్యూహాత్మక అంశాలపై ఇరు పక్షాలు అభిప్రాయాలను పంచుకున్నాయి.

4. చర్చలు స్నేహపూర్వక మరియు సుహృద్భావ వాతావారణంలో జరిగాయి. తదుపరి సంప్రదింపులను పరస్పరం అనుకూలమైన తేదీలో నిర్వహించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**

**ఆగస్ట్ 11, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.